GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 17 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# బస్ కోసం చిన్నారుల బాధలు

రోడ్ల మీద వాహనాలు అపుతూ ఇబ్బందులు.


మర్రిగూడ టూ మాల్ రూట్ లో బస్సులు లేక విద్యార్థుల అవస్థలు.

తప్పతాగి నడుపుతున్న వాహనదారులను లిఫ్ట్ అడుగుతున్న దుస్థితి.

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి పిల్లల వేడుకోలు..



2లో



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**
మండలంలోని మోడల్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, చదువు పూర్తయిన తర్వాత సాయంత్రం సమయంలో, ఇంటికి వెళ్లడానికి బస్సుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# 75 ఏండ్ల వృద్ధుని పై నాగులదేవులపల్లి గ్రామస్తుల దాడి

- ఫామ్ హౌస్ లోకి చొరబడి గెస్ట్ హౌస్ అద్దాలు, డోర్లు ధ్వంసం
- నయీంపై గణేట్ రాళ్లతో, ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి
- నయీమ్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



9లో

# నర్సపూర్ బివిఆర్ఐటి ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 16: నర్సపూర్ బివిఆర్ఐటిలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో జరిగింది.



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన తరుణ్ (20) నర్సపూర్ పట్టణ సమీపంలో ఇంజనీరింగ్ బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. నర్సాపూర్ లొ ఒక ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ రోజు కళాశాలకు వెళ్లి వస్తుఉండేవాడిని తెలిసింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో ఉంటున్న హాస్టల్ లొ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.


# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..

ఇందిరమ్మ పాలనలో -పేదల ఆశలకు నిజమైన భరోసా.

మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ.

8లో




# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- విద్యార్థులు యూపీఎస్సీ పరీక్షల పై అవగాహన పెంచుకోవాలి
- విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పారితోషికం అందజేత
- పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సేవలు అభినందనీయం...
- ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి
- ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి

7లో

# బస్ కోసం చిన్నారుల బాధలు.




సాయంత్రం నాలుగు గంటల నుండి సుమారు ఆరు గంటల వరకు రోడ్లపై వాహనాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఇంటికి త్వరగా వెళ్లాలన్న తొందరలో ప్రైవేట్ వాహనాలను లిఫ్ట్ అడుగుతున్నారు. సాయంత్రం సమయంలో తప్పతాగి నడుపుతున్న వారి వాహనాలను అపుతూ, బిక్కుబిక్కుమంటూ గమ్యం చేరుకుంటున్నారు. గుర్తు తెలియని వాహనాలను ఆపడం వల్ల, చిన్నారులకు ప్రమాదం లేకపోలేదు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రంక్అండ్ డ్రైవ్ ల కారణంగా విద్యార్థులు ప్రమాదంలో చిక్కుకునే పరిస్థితి ఎక్కువగా కనబడుతుంది. ఈ సమస్యపై అధికారుల దృష్టికి కొంతమంది తీసుకువెళ్లినప్పటికీ, ఎలాంటి పరిష్కార చర్యలు లేవు. పిల్లలు రోడ్లపై గంటల తరబడి నిలబడి, వాహనాల కోసం ఎదురుచూస్తున్న తీరు దారిన పోయే వారికి కూడా బాధను కలిగిస్తుంది. రేపటి భవిష్యత్తుకు బాటలు వేసే చిన్నారులు, వాహన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న తీరు మనసును కలచి వేస్తుంది. ప్లీజ్ బండి ఆపన్న, ఇక్కడి వరకే అంటూ రోడ్డుపైకి పరుగులు తీస్తూ వ్యధను అనుభవిస్తున్నారు. చదువుకోవడం కంటే గమ్యాన్ని చేరడమే చిన్నారులకు సవాలుగా మారింది. ఈ పరిస్థితిని చూడలేకనే, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ బాట పడుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈ సమస్యపై స్పందించి సాయంత్రం నాలుగు గంటల నుండి అయిదు గంటల సమయంలో మర్రిగూడ టూ మాల్ కు రెండు బస్సులను పంపాలని చిన్నారులు కోరుతున్నారు. పిల్లల చదువు కోసం గదులనే కట్టిస్తున్న రాజన్న, పిల్లల భద్రత దృశ్యా బస్సులు వేసి మరో పుణ్యం మూట కట్టుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

# ఇన్ఫాయి కళాశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఐ సి ఎఫ్ ఏ ఐ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ ఇన్ఫాయ్ డీమ్ టు బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన అత్యుత్తమ కేంద్రాలలో ఒకటైన మహిళల అభివృద్ధి కేంద్రం సిడబ్ల్యుడి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ తో కలిసి 16 జూలై 2025న ఇన్ఫోయు క్యాంపస్లో ఒక ప్రభావితమైన ఆరోగ్యవహగ్గాహన కార్యక్రమాన్ని నిర్వహించింది . ఈ కార్యక్రమం ఉద్దేశం విద్యార్థులు అధ్యాపకుల,సిబ్బందిలో శారీరక ఆరోగ్యం మరియు జీవనశైలి పై అవగాహన పెంపొందించి సమగ్ర ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యాచరణకు ప్రఖ్యాత వైద్య నిపుణురాలు డాక్టర్ దివ్య బాస్ మార్గదర్శకత్వం వహించారు. ఆమె నిర్వహించిన ఫిజికల్ వెల్నెస్ సేషనల్ లో శారీరక ఆరోగ్య నిర్వహణ సమతులు ఆహారం ధ్యాన పద్ధతులు మరియు క్రమబద్ధకమైన జీవనశైలి పై ఆమె వివరణాత్మకంగా చర్చించారు. ఆమె ఉపన్యాసం ఆలోచనలు తావిచ్చే విధంగా నిజ జీవితానికి అనువహించేల సున్నితంగా మరియు స్పష్టంగా సాగింది క్రమశిల జీవనశైలి సుఖదాయకమైన జీవితం యొక్క మూలాధారం అన్న సందేశాన్ని ఆమె వినూత్నంగా అందించారు. అర్బన్ ప్రాంతాల్లో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై కూడా ఆమె దృష్టి సారించారు. జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణకు అనుసరించదగిన చర్యలను సూచించారు. వ్యక్తుల రోజు వారి అలవాట్లు పర్యావరణం మరియు మానసతత్వం పట్ల అవగాహన కలిగిన నిర్ణయాలు తీసుకోవడమే ఆరోగ్యంగా ఉండటానికి మార్గమని ఆమె వివరించారు. సాంగ్ క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను సరళంగా వివరించి వాస్తవిక పరిష్కారాలను సూచించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఐబీఎస్ ఏఐ సొసైటీ చైర్ పర్సన్ ఎస్ శోభారాణి యశస్వి , సౌజన్య హాజరు విశేషంగా ఆకట్టుకుంది. ఆమె ఆరోగ్య , అభివృద్ధి కార్యక్రమాల పట్ల చూపుతున్న మద్దతు అందరికీ ఆదర్శప్రాయంగా ఉంది. ఇన్ఫె రిజిస్టర్ డాక్టర్ ఎస్ విజయలక్ష్మి కూడా ఈ సమావేశంలో పాల్గొని విద్యాసంస్థలలో ఇలాంటి ఆరోగ్య కేంద్రిత కార్యక్రమాల అవసరాన్ని హైలెట్ చేశారు. డాక్టర్ పద్మావతి, డాక్టర్ కలచి, ప్రొఫెసర్ జయంతి రెడ్డి, ప్రొఫెసర్ వీణ, డాక్టర్ అనిత, ఆచార్య పలు విభాగాల ప్రొఫెసర్లు హెచ్ డి స్కాలర్లు స్వాతి,సి అరుణ రాజు చురుకుగా పాల్గొన్నారు. చర్చల్లో తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సిడబ్ల్యుడి సభ్యులు, మురళీధర్ పి, హర్షిత్ గబు, మిస్ శ్రేయ గుప్తా, నజారియా నుండి సౌరవ్, జెరో బిందు,రాజ్ , సహిల్, ఆశ్లేష, క్లబ్బు న్యూ స్పేర్ నుండి అర్బన్ ముఖ్యపాత్ర వహించారు. నిర్వహణ నైపుణ్యం సమన్వయంతో ఈ కార్యక్రమం గొప్ప విజయం సాధించగలిగింది. ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమం ప్రజల్లో తక్షణ అవసరంగా ఉన్న ఆరోగ్య విషయాలను వెలుగులోకి తీసుకువచ్చి ఆరోగ్యం పై పెట్టే పెట్టుబడి ఇప్పుడు ఎంపిక కాదని అది అవసరమని గుర్తుచేసింది . మహిళల అభివృద్ధి కేంద్రం సిడబ్ల్యుడి ఇన్ఫాయి తరఫున డాక్టర్ దివ్యభాస్వాడ మరియు ఆమె బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది వారి సమయం సహనం మరియు సమాజ ఆరోగ్య పట్ల చూపిన అంకితభావం ఈ కార్యక్రమాన్ని స్మరణీయంగా మారి యు మార్చేయగల అనుభూతిగా మార్చింది



## కోమటిరెడ్డి సంకీర్తన రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణి.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుమారుడు కోమటిరెడ్డి సంకీర్తన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల అల్వాల్ రెడ్డి పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు. సంకీర్తన రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుడిని కోరుకున్నారు. రానున్న రోజుల్లో యువ నాయకుడిగా ఎదిగి ప్రజలకు సేవ చేసేలా భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజపేట తండా మాజీ సర్పంచ్ సక్కుబాయిబిచ్చ నాయక్, ఐతగోని వెంకన్న గౌడ్, వట్టిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు సల్వోజు బిక్షమాచారి, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం మార్కెట్ యాకూబ్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరం శ్రీ టౌన్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన షేక్ యాకూబ్ హైస్కూల్ విద్య పూర్తికాగానే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిషన్ వ్యాపారి వీర్ల వెంకటరత్నం యాదవ్ వారి కుమారుడు వీర్ల వరప్రసాద్ యాదవ్ ల వద్ద 55 సంవత్సరాల పైగా నిజాయితీగా కమిట్మెంట్ తో ఒకే కుటుంబం వద్ద గుమస్తాగా పనిచేశారు. అనంతరం అదే ఖమ్మం మిర్చి మార్కెట్ లో కమిషన్ వ్యాపారిగా రైతుల సేవలో కొనసాగుతున్నారు. యకూబ్ మొదటి నుండి ఎన్టీఆర్ కి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా కొనసాగారు. టిడిపి కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనేవారు. ఖమ్మం జిల్లాలో దూదేకుల సంఘం అభివృద్ధిలో సంఘం వ్యవస్థాపకుడు పకీర్ సాహెబ్ తో కలిసి దూదకుల సంఘం ఐక్యత కోసం కృషి చేశారు.యకూబ్ సమాజసేవ కార్యక్రమాలలో ముందు ఉండేవారు.పేద కార్మికులకు పేద ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పించేవారు.ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నారు. యాకుబ్ కుమారుడు షేక్ లతీప్ ప్రస్తుతం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో నియమితులైనారు. వారి కుటుంబం అంతా ఖమ్మం మార్కెట్లో రైతుల సేవలో ఉన్నారు.యకూబ్ ఈ నెల 9న అనారోగ్యంతో మృతి చెందారు.యాకూబ్ కుటుంబాన్ని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి అమర్ పాషా జిల్లా నాయకత్వం పరామర్శించి నివాళులర్పించారు. యాకూబ్ మృతి దూదేకుల సంఘానికి తీరని లోటు అని అన్నారు.

# గమ్యం మరచి.. యువత గంజాయి వైపు

గ్రామాల్లో మత్తుకు బానిసలవుతున్న భవిష్యత్ తరం

**సంస్థాన్ నారాయణపూర్, జూలై 16(క్రైమ్ మిర్రర్):** గ్రామీణ యువతలో ప్రమాదకరమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఉద్యోగాలు, వ్యవసాయం, పరిశ్రమలపై దృష్టిపెట్టాల్సిన వయసులో కొంతమంది యువకులు గంజాయి, మత్తు మందులు, మద్యం వంటివాటికి బానిసలవుతున్నారు. గ్రామాల్లో విద్య, శ్రమతో ఎదగాల్సిన యువత ం మత్తు పదార్థాల వలలో పడిపోతున్నారు. ఇది ఒక్క కుటుంబ సమస్య కాదు ం సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోంది.

**ఒక తల్లి కన్నీటి మాటల్లో ఇలా చెబుతోంది:**

"నా కొడుకు ఇంటి ఆస్తులు అమ్మి మద్యం తాగడానికే వాడుకుంటున్నాడు. రోజురోజుకీ మనిషిగా తగ్గిపోతున్నాడు..."

గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి నాశనకర అలవాట్లకు బానిసలవుతున్నారు. పొలం పనులు మానేస్తున్నారు, చదువు పట్టడం లేదు, కుటుంబాల మీద బాధ్యతలు మరిచిపోతున్నారు.

చెత్తా స్నేహితుల ప్రభావం, సోషల్ మీడియా ద్వారా చొరబడుతున్న మత్తు పదార్థాలు ం ఇవన్నీ గ్రామాలలో శాంతిని కల్లోలానికి గురి చేస్తున్నాయి.



ఇది ఒక ఇంటి బాధ కాదు – ఒక సమాజపు నిద్ర లేకపోవడం.

- గ్రామాల్లో యువతకు మార్గదర్శనం కావాలి
- నిత్యం గమనించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చైతన్యవంతులు కావాలి.
- గ్రామ పంచాయతీలు, పోలీస్ వ్యవస్థ, యువజన సంఘాలు చట్టబద్ధంగా చొరవ చూపాలి

ఈనాటి యువతను వదిలేస్తే, రేపటి గ్రామాలు చీకట్లోకి వెళతాయి. ఇప్పుడే మేలుకోండి – యువతను గెలిపించండి, దేశాన్ని వీరమళ్ళ కార్తీక్ గౌడ్ బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు

# కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ జెఏసి జిల్లా కమిటీ ఎన్నిక



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా గ్రామపంచాయతీ కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ల జెఏసి కమిటీని బుధవార రాష్ట్ర జెఏసి ప్రధాన కార్యదర్శి ఆర్కె నాయుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గోపగాని సత్యనారాయణ అధ్యక్షుడుగా లింగాల రాములు(నూతనకల్) ఉపాధ్యక్షుడుగా చింతామధు ,ప్రధాన కార్యదర్శిగా గంటా నాగార్జున(మద్దిరాల) కార్యదర్శులుగా బొడ్డు పీటర్ కోటా రాంబాబు. జిల్లా జెఏసిమహిళా కార్యదర్శులు ఏలేటి సుమలత పి ఉష, కోశాధికారిగా కొండా సైదులు, సలహాదారులు తన్నీరు వెంకన్న కేతవరం సైదులు ప్రచార కార్యదర్శి భాషబోయిన లింగయ్య. మీడియా ఇంచార్జ్ తిరగమల్ల వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులుగా చెరుకు శంకర్ సయ్యద్ సిద్దిపాషా, భాషమియా, కలగాని ఉపేందర్,దాసరి అంజయ్య జిడి కృష్ణ దావీద్ పసుపులేటి ముత్తయ్య లు ఎన్నుకున్నారు.

# వృద్ధుడి అదృశ్యం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో నివసించే వెంకటయ్య వయస్సు 68, ఈనెల 15వ తేదీన ఉదయం 9:30 సమయం నుండి కనిపించడం లేదని కోల ముఖం కలిగిన ఇతను క్రీమ్ కలర్ ఫుల్ హ్యాండ్ షర్టుతో బ్లాక్ ప్యాంటు ధరించారని ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలంటూ సబ్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# చిన్న కొడప్గల్ గ్రామంలో రోడ్డుపై మిషన్ భగీరథ నీరు,పట్టించుకోని అధికారులు

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అస్తవ్యస్తంగా మారిందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచు మిషన్ భగీరథ నీళ్ల లీకేజీ అవుతూ రోడ్డుపైన ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బురద రోడ్డుపై స్థానికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## శానిటేషన్ సిబ్బంది నూతన పరికరాల పట్ల అవగాహన పెంచుకోవాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో 45వ రోజు కార్యకలాపాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపి కిట్లు పంపిణీ చేసిన అనంతరం మ్యానుహోల్ క్లీన్ చేయుటకు మిషన్ ట్రైపాడ్ ద్వారా మ్యానుహోల్ క్లీనింగ్ చెయుటపై అవగాహన కల్పిస్తూ ఈ మిషన్ ద్వారా సమయం ఆదా కావడమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకున్న వారు అవుతారని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి జాన్ కృపాకర్, కార్యాలయ మేనేజర్ నాగేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా మరియు మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యములో మునుగోడు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు.. కేక్ కట్ చేసి,బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి,,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## భువనగిరిలో మినర్వా హెూటల్ ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**భువనగిరి , జులై 16 (క్రైమ్ మిర్రర్):** భువనగిరి బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మినర్వా హెూటల్ ని ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మినర్వా హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు . మంచి రుచికరమైన వంటలు చేస్తూ పరిశుభ్రత పాటిస్తూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు . ఒక్కసారి మన హెూటల్ భోజనం చేస్తే అమ్మ చేతి వంట గుర్తుకు రావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , గ్రంథాల చైర్మన్ అవేజ్ చిస్తి, హెూటల్ మేనేజింగ్ డైరెక్టర్స్ కొత్తకాపు రుకేష్ రెడ్డి , ఆర్ ప్రణీత్ , కొత్తకాపు మణికాంత్ రెడ్డి , కొత్తకాపు శైని రెడ్డి , దేవి చాందిని , కొత్తకాపు శ్రీనివాస్ రెడ్డి , ఆర్ ఆనంద్ స్వామి తదితరులు పాల్గొన్నారు .

# సామాజిక ఉద్యమ ధీరుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ కన్నుమూత

- ప్రముఖుల ఘన నివాళి
- జనగామ వైద్య కళాశాలకు ప్రభంజన్ పార్థీవదేహం

**పాలకుర్తి, జూలై 16(క్రైమ్ మిర్రర్):** సామాజిక ఉద్యమ నాయకుడు, అట్టడుగు వర్గం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసు సాధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేసి తెలంగాణ కోసం ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సామాజిక తెలంగాణ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాటం చేసి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో ఒక సామాన్య గొర్రెల కాపరి యాదవ కుటుంబంలో యాదనాల కొమరమ్మ సోమయ్య దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించిన డాక్టర్ యాదనాల ప్రభంజన్ యాదవ్ మొట్టమొదటి సారిగా గ్రామం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ సాధించి ఆల్ ఇండియా రేడియో నందు విధులు నిర్వహించి, న్యూ డిల్లీ జాతీయ ప్లానింగ్ కమిషన్ నందు పిఆర్ఓ గా విధులు నిర్వహించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామా చేసారు. విద్యార్థి దశ నుండే ప్రగతిశీల వామపక్ష ఉద్యమాల కీలకపాత్ర పోషిస్తూ డోలు దెబ్బ, యాదవ ఇంటలెక్షన్ ఫోరం, సామాజిక తెలంగాణ జాక్ ఏర్పాటు చేసి నిరణతరం ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా దొడ్డి కొమురయ్య చిత్రాన్ని మొట్టమొదటగా చేయించిన వ్యక్తి, సత్యశోధక సామాజిక విద్యాపీఠం స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించారు. గద్దర్ తో పాటు జననాట్యమండలిపై తన ఎంఫిల్ థీసిస్ ప్రజెంట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బిఎస్పి పార్టీ జనరల్ సెక్రటరీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమ సంఘాలతో కలిసి పని చేశారు. ఆ తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో జర్నలిజం విభాగంలో ప్రొఫెసర్ గా తన సేవలను కొనసాగగించి పదవీ విరమణ పొందారు. సామాజిక ఉద్యమకారుడిగా తెలంగాణ జన సేన స్థాపించి సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా అహర్నిశలు పరితపించిన ప్రభంజన్ మండల్ టీవీ ని స్థాపించి సోషల్ మీడియా ఛానల్ ద్వారా ఉద్యమాలు చివరి వరకు కొనసాగిస్తూ తుది శ్వాస వరకు సామాజిక న్యాయం కోసం మేం ఎంతో మందిమో మాకు అంత వాటా నినాదంతో బహుజన ఉద్యమాన్ని నడిపిస్తూ అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. బహుజన మీడియా, ద వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్ లాంటి ఎన్నో పుస్తకాలను రచించి బ్రతికున్నంత కాలం విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడినట్లే తన మరణానంతరం కూడా వైద్య విద్యార్థులకు తన శరీరం ఉపయోగపడాలనే సామాజిక స్ఫూర్తితో చివరగా తన భౌతిక దేహాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగాం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కి సమర్పించారు. ప్రభంజన్ మహోన్నతమైన ఆశయాన్ని కొనియాడుతూ వారి ఆశయాన్ని గౌరవించి నెరవేర్చిన భార్య డాక్టర్ రేఖ, కుటుంబ సభ్యులు పార్దిన దేహాన్ని వైద్య కళాశాలకు ఇచ్చినందుకు పలువురు ప్రముఖులు అభినందించారు. కుమారులు విశ్వామిత్ర, సత్యశోధక్ సోదరులు రమేష్, శ్రీనివాస్, వీరాస్వామి, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, బావలు రవీంద్ర, బద్రి, రాంచందర్, రాజయ్యలకు గ్రామ మాజీ సర్పంచులు పుల్లయ్య, కొంరయ్య పోతన చైతన్య వేదిక సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు కర్రేటి శంకర్రావు, సి. హెచ్ దళపతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ప్రభంజన్ పార్థీవ దేహాన్ని హైదరాబాద్ ఆసుపత్రి నుండి పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి తీసుకొచ్చి తను స్థాపించిన పాఠశాలలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రముఖులు



ఆయనకు జోహార్లు తెలిపి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల గద్దర్, హిందూ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, న్యాయవాది కదిరే కృష్ణ, వివిధ సంఘాల అధ్యక్షులు కొంగర నరహరి, అమరేందర్, పెండ్లి అశోక్ బాబు, కోలా జనార్దన్ గౌడ్, మల్లేష్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పులి గణేష్, సంఘీ వెంకన్న, సింగారం దీపక్, మాజీ దేవస్థానం ఛైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, తిరుమలగిరి సర్పంచ్ పుల్లయ్య, గూడూరు తాజా మాజీ సర్పంచ్ మంద కొమురయ్య, ఎదునూరి మదర్, మాన్యపు విజేందర్ తదితరులు ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ప్రభంజన యాదవ్ ఆశయాల సాధనకై కృషి చేస్తామని నినదించారు. జనగామ వైద్య కళాశాల వద్దకు టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరుశరాములు తదితరులు చేరుకొని నివాళులు అర్పించారు.

# ఇచ్చిన మాట తప్పని నైజం

- ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులకు కొండంత అండ.
- మూడు రోజుల క్రితం మాట ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి.
- నిర్మాణ పనులకు శంకుస్థాపనతో హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు.
- సొంత ఖర్చుతో ప్రహరి గోడ, అయిదు తరగతి గదులు, 20 బాత్రూంల నిర్మాణానికి శ్రీకారం



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి)లో ఉన్న సమస్యలను క్రైమ్ మిర్రర్ కథనంలో ప్రచురితమైన విషయం అందరికి విధితమే. ఈ సమస్యపై స్పందించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గత ఆదివారం కస్తూరిభా పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, కలుగుతున్న సమస్యలను ఉపాధ్యాయులను, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి పరిస్థితిని చూసి చలించిపోయిన రాజన్న, వెంటనే పరిష్కార చర్యలు తీసుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేవుడిలా నిలిచిన రాజగోపాల్ రెడ్డి, మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు. తన స్వంత డబ్బుతో పాఠశాలను అభివృద్ధి చెయ్యాలని నిర్ణయం తీసుకొని, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు, బుధవారం శంకుస్థాపన చేశారు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రజల్లో నమ్మకం కలిగేలా చేయడంలో భాగంగా, కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతిలో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్దినులకు నగదు బహుమతిని స్వయంగా అందించడానికి, ఈ నెల 13న కస్తూరిబా విద్యాలయానికి వెళ్లిన శాసనసభ్యుల దృష్టికి పిల్లలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వచ్చాయి. విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మిటరీ గదులు, బాత్రూమ్స్ లేవని.. ఉన్న బాత్రూమ్స్ కూడా సరిగ్గాలేవని రాజ్ గోపాల్ రెడ్డికి విన్నవించారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తన కళ్లారా చూసిన రాజ్ గోపాల్ రెడ్డి, వెంటనే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణం, అదనపు బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.. అదేరోజు వ్యక్తిగత ఇంజనీరు కస్తూరిబా విద్యాలయానికి చేరుకొని, విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, బాత్రూమ్స్, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్టిమేషన్స్ రెడీ చేసారు..విద్యార్థినులకు మాట ఇచ్చిన ప్రకారం, రాజ్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులతో కస్తూర్బా విద్యాలయానికి ప్రహరీ గోడ, అయిదు తరగతి గదులు, ఇరవై బాత్రూమ్ లను నిర్మిస్తున్నారు. బుధవారం అభివృద్ధి పనులను ప్రారంభించాలని, స్థానిక మండల నాయకులకు ఆదేశించడంతో, స్థానిక నాయకులందరూ కలిసి, ప్రహరీ గోడ అదనపు తరగతి గదులు, అదనపు బాత్రూంల నిర్మాణానికి ముగ్గు పోసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు...మాట ఇచ్చిన మూడు రోజుల్లోనే ఆ మాటను సాకారం చేస్తూ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి కస్తూర్బా విద్యాలయ విద్యార్థినులు, సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలిపారు...



# రూ.71 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ వట్టెపల్లి ప్రాంతంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో 71 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జీ నిర్మాణ పనులను బుధవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సీసీ రోడ్డు, రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తె తే మైలార్‌దేవ్‌పల్లి నుంచి శాస్త్రీపురం, వట్టెపల్లి వెళ్ళ ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఇది నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సులువైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందిచడమే తమ లక్ష్యమన్నారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస్, డిఈ కార్తీక్, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ రవికుమార్, ఈఈ నరేందర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, ప్రేమ్ గౌడ్, జీవన్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, యంజాల శేఖర్ నేత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో సేవలందిస్తున్న ఆడపడుచుకులకు నూతన వస్త్రాలు అందజేసిన కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** బోనాల పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా కొత్త ఒర్వడిని ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం దక్కేలా వారిని సన్మానించడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. హైదర్షాకోట్ గ్రామంలోని అమ్మవారి దేవాలయంకు నిరంతరం సేవలు అందిస్తున్న ఆడపడుచులకు పూలపల్లి రాజేందర్‌రెడ్డి దంపతులు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- స్కాలర్షిప్పు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు
- ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి
- చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి
- బిబిఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు



**చౌటుప్పల్, జూలై 16(క్రైమ్ మిర్రర్):** విద్యారంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.. బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో స్వాగతం సభలు నిర్వహించి, కళాశాల కమిటీ వేయడం జరిగింది, అనంతరం విద్యార్థులతోటి సమస్యలు తెలుసుకుంటూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారానికై విద్యా రంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 8150 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, అదేవిధంగా చౌటుప్పల్లో ప్రభుత్వం కళాశాల ఎన్నికల హామీగానే మిగిలిపోయిందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ప్రవేట్ వైపు చూస్తున్నారని, చదువుకు దూరమైతున్నారని హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్,మండల ఉపాధ్యక్షులు వరుణ్,,మండల కమిటీ సభ్యులు కిషోర్,సృజన, నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మాధురి,సృజన,శ్రీవాణి,కృష్ణ నూతన బాయ్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# లక్కీ డ్రా మోసం..ఇద్దరు అరెస్ట్

**మిర్యాలగూడ, జూలై 16(క్రైమ్ మిర్రర్):** అధిక వడ్డీ ఆశ చూపి, లక్కీ డ్రా స్కీంల పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలను మోసం చేసిన ఖిలాడీ లేడీ బండి సంధ్యతో పాటు మరో నిందితుడు అవిరెండ్ల అఖిల్‌ను మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి పలు డాక్యుమెంట్లు, బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు వివరాలను మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బండి సంధ్య (హౌసింగ్ బోర్డు కాలనీ), అవిరెండ్ల అఖిల్ (సుందర్‌నగర్) కలిసి ఈజీ మనీ కోసం అధిక వడ్డీలు ఇచ్చే పేరుతో మిర్యాలగూడ, నేరేడుచర్ల ప్రాంతాల వారిని మోసం చేశారు.కొంతకాలం వడ్డీలు చెల్లించిన తర్వాత సుమారు ?32 లక్షలు వసూలు చేసి మోసం చేశారు. తర్వాత మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు 'ఫ్రెండ్స్ ఎంటర్‌ప్రైజెస్' పేరిట లక్కీ డ్రా స్కీంను ప్రారంభించి, నెలకు ?1,000 చొప్పున సుమారు 72 మందినుంచి లక్షల రూపాయలు వసూలు చేశారు. కానీ ప్రకటించిన బహుమతులు ఇవ్వకుండా బోర్డును తిప్పేయడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.అవినీతి మాయం వెలుగు చూసిన వెంటనే కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆదేశాలతో ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ..అధిక వడ్డీ, లక్కీ స్కీముల పేరుతో మోసాలు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తప్పవు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో మోసపోవద్దు అని హెచ్చరించారు.ఈ కేసును సజాగ్రత్తగా ఛేదించిన వన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు మోతిరాం, సోమనార్సయ్య, ఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీను, ప్రసాద్,సంధ్యలను డీఎస్పీ అభినందించారు.




# ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర 22వ డివిజన్‌లోని భారతినగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. 21వ డివిజన్‌లోని ద్వారకనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీక్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ రవి, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన ఏఐ, డిజిటల్ నైపుణ్యాల యువశక్తి సాధనలో పాల్గొన్న వర్సిటీ విద్యార్థులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థుల బృందం జూలై 15న హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఏఐ, డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువశక్తి సాధనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగాన్ని పురస్కరించుకోని జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తూ పాల్గొన్న విద్యార్థులు సలీం పాషా, తేజశ్రీ, శ్రీజా, కావ్య, ప్రవళిక ఉగ్గే తమ లోని సృజనాత్మకత, సాంకేతిక అవగాహనను ప్రతిబింబించేలా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రధానంగా యువత శక్తిని అత్యాధునిక సాంకేతికతలతో వినియోగించుకునే దిశగా దృష్టిసారించింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి నిలయం డైరెక్టర్ అందించిన ప్రేరణాత్మక సందేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 21వ శతాబ్దపు నిరక్షరాస్యులు చదవలేని వారికాదు, మార్పును అంగీకరించలేని, పాతది వదిలి కొత్తదాన్ని నేర్చుకోలేని వారే. ర్యక్రమంలో పీజేటీఎయూ విద్యార్థుల రూపొందించిన వివిధ వినూత్న ప్రాజెక్టులు ఆసక్తికరంగా ఆకట్టుకున్నాయి. అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కళాశాల, సంగారెడ్డి విద్యార్థులు అభివృద్ధి చేసిన "బహుళోపయోగ వ్యవసాయ యంత్రం", అగ్రికల్చర్ కళాశాల, పాలెం విద్యార్థులు రూపొందించిన మట్టి పర్యవేక్షణ కిట్. పలు అగ్రశ్రేణి కళాశాలల




విద్యార్థులు ప్రదర్శించిన ఏఐ ఆధారిత భవిష్యత్ దృష్టి కలిగిన ప్రాజెక్టులు, వ్యవసాయ రంగంతో పాటు వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాల రూపంలో రూపొందించబడ్డవి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతికతపై అవగాహనను పెంపొందించడమే కాక "వెబ్‌నెట్‌వర్కింగ్, ఆవిష్కరణ, సమకాలీన సమస్యలపై పరిష్కార దృక్పథాన్ని" కలిగించే వేదికగా నిలిచింది. పీజేటీఎయూ విద్యార్థులు ఈ అనుభవం తమలో కొత్త ఆలోచనలకు బీజం వేసిందని, వ్యవసాయంతో పాటు ఇతర రంగాల్లోనూ డిజిటల్ పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా ముందడుగు వేసినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం యువతలో విద్య, మార్పు, ఆవిష్కరణ, నాయకత్వం అనే విలువలను నాటిన స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.

# నివాసాల మధ్యలో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయవద్దని స్థానికుల వినతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడలోని విగ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, కేకే- 2నగర్, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీల మధ్య ఎస్‌టిపి(సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)ను ఏర్పాటు చేయకూడదని హైదరాబాద్ జమండలి కార్యాలయంలో అధికారులను కలిసి కాలనీల వాసులు వినతిపత్రం అందజేశారు. దాదాపు పది కాలనీల మధ్యలో ఇలాంటి మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం, వాతావరణ కాలుష్యం, శబ్ధ కాలుష్యం కలిగి ఆరోగ్య సమస్యలు తలేత్తే అవకాశం ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇటువంటి ఎస్‌టిపిలను కాలనీల మధ్యలో నెలకొల్పడం వల్ల కాలుష్యంతో పాటు స్థానికులు అనేక రోగాలబారిన పడే అవకాశం ఉందని కాలనీ వాసులు తెలిపారు, ఇటీవలే ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి సమస్యలు వివరించామని అధికారులను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని



ఆదేశించారన్నారు. అందులో భాగంగా కాలనీ వాసులంతా కలిసి హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు కార్యాలయంలో అధికారులతో చర్చించడం జరిగిందని అధికారులు సానుకూలంగా స్పందించారని రెవెన్యూ శాఖ వారితో చర్చించి ఇతర ప్రాంతంలో ఎస్‌టిపి నిర్మించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

# కుల్కచర్ల తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా** కుల్కచర్ల తహసీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ బుధవారం సందర్శించారు. సందర్భంగా భూభారతి రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వారు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను ఆన్ లైన్ లో చెక్ చేసి పంపించారని సక్సెషన్, మ్యూటియేషన్, డిఎస్ పెండింగ్ ఎన్ని పూర్తి చేశారని, మండల రెవెన్యూ అధికారిని డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు టార్గెట్ ప్రకారం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పూర్తి చేయాలనీ వారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాజా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను అందించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్
- ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కేజీబీవీ బాలికల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను ఉపాధ్యాయులు బోధించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కెజిబివి బాలికల పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలలోని తరగతి గదులను, డార్మెంటరీని, వాష్ రూములను, వంట గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని హాస్టల్ వార్డెన్ సుందర్ రాజును అదేచించారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి చదివించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా, బుక్స్, యూనిఫార్మ్స్ వచ్చాయా, అని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని వారికి అర్థమయ్యే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా తీసుకోవాలని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటేనే తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు, భవిష్యత్ బాగుంటుందని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని, విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హమ్మద్ హబీబ్ మండల రెవెన్యూ అధికారి మనోహర్ చక్రవర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







## నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని దోమ ఎంపీడీఓకు వినతి పత్రం ఇచ్చిన బిఎస్పి పార్టీ నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు ఇవ్వాలని వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండల ఎంపీడీఓకు బి ఎస్ పి పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ దోమ మండల అధ్యక్షులు రాపోల్ నర్సింలు మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాల్లో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని రేకులషెడ్డు గుడిసెలో ఉంటున్న వారిని మండల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి అర్హులు అయిన వాళ్లకే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు లేని పేదలకు కాకుండా అధికార పార్టీలో ఉన్న వాళ్లకు మాత్రమే మంజూరు చేస్తున్నారని అన్నారు. పేదలను గుర్తించి వారికి ఇల్లు ఇవ్వకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన వారు హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే త్వరలో పెద్ద ఎత్తున బిఎస్ పి పార్టీ నుండి నిరసన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు దస్తయ్య దండు. వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పల్లెకు బీటీ రోడ్లు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పూడూరు మండలం చిట్టెంపల్లి నుండి లాల్ పహాడ్ వరకు నూతనంగా రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాలలోని చిన్న చిన్న తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ప్రతి పల్లెకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లేన్లుగా రోడ్డును నిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టిందని అన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి అయుబ్, కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాకంచెర్ల పెంటయ్య, లాల్ కృష్ణ ప్రసాద్, పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని, విద్యార్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో పాలకూర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షల పైన అవగాహన కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి మాట్లాడుతూ... జ్ఞాన వికాసానికి పుస్తక పఠనం మేలు చేస్తుందని అన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష విధానంలో ఉన్న మౌలిక అంశాల స్వరూపాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. యూపీఎస్సీ చదవాలని ఆకాంక్ష ఉన్న విద్యార్థులకు తమ ఫౌండేషన్ చేయూతనందిస్తుందని విద్యార్థులకు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కలిగించి వారిని ఆ దిశగా ఎదిగే విధంగా పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. యూపీఎస్సీ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు ప్రిన్సిపల్ సరస్వతి చేతుల మీదుగా ఆయన అందజేశారు.

**-యూపీఎస్సీ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపల్ సరస్వతి**

పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, వారు అందించిన యూపీఎస్సీ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ




స్టడీ మెటీరియల్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఎంతోమంది చదువుకున్న యువత నేడు గ్రామీణ ప్రాంతాల నుండి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలను సాధిస్తున్నారని గుర్తు చేశారు.

**- ప్రతిభ విద్యార్థులకు నగదు బహుమతి అందజేత...**

ఆదర్శ పాఠశాలలో 6, 7, 8, 9, 10, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ... యూపీఎస్సీ చదవడానికి తాము ఆసక్తి కనబరుస్తున్నట్లు వారికి తెలిపారు. యూపీఎస్సీ చదవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులకు తమ ఫౌండేషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చైర్మన్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ, పూర్ణిమ, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.


# మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉపాధి కల్పించాలి..

**మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ..**

**మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం**

**డిసిసి జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రాంమ్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజాతంత్ర ఉద్దేశమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారికి నియోజకవర్గా ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి నియోజకవర్గ ఇందిరా క్రాంతి మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్థానిక నాయకులు అధికారులతో కలిసి మహిళ సంఘాలకు ఒక కోటి 19 లక్షల రూపాయల చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మహిళలు శక్తివంతులు అయి ఉండాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రకాల పథకాలను మహిళల పేరిట మంజూరు చేసి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి గ్రామాలల్లో మహిళా సంఘాల ద్వారా వ్యాపారాల్లో స్థిరపడాలని వడ్డీ లేని రుణాలను ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో




మహిళలను మహారాణులను చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళల పేరు మీదనే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నామని అన్నారు. పరిగి నియోజకవర్గానికి 5143 రేషన్ కార్డులు మంజులయ్యాయని తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి %ಡ% షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మేయర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న పేదవారికి ప్రభుత్వం అండగా ఉండాలని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత



దయాసాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, బద్దం రాము గౌడ్, జెల్ల రమేశ్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఆటోకు మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలి

**మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి**


**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లు తమ ఆటోల ఆర్‌సీ, లైసెన్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు తీసుకోని వచ్చి మై ఆటో ఈజ్ సేఫ్ ఆప్‌లో మోటర్ వాహనాల చట్టం రూల్ 267, 270 ప్రకారం నమోదు చేసుకోవాలని మాదాపూర్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటోలకు మై ఆటో ఇస్ సేఫ్ పోస్టర్స్ అందజేసి అతికించారు. ఈ సందర్భంగా మొత్తం 410 ఆటోలను గుర్తించి వారికి మై ఆటో ఇస్ సేఫ్ అనే అప్లికేషన్‌లో వారి డీటైల్స్ రికార్డు చేసి వారి ఆటోకు పోస్టర్స్‌ను మంజూరు చేసి ప్రతి ఒక్క ఆటోకు అతికించడం జరుగుతందన్నారు. అనంతరం నార్సింగి సర్కిల్‌లో ప్రజలకు తగు జాగ్రత్తలతో పాటు మై ఆటో ఇస్ సేఫ్ పోస్టర్ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు

## బోనాల పండుగ సందర్భంగా ప్రేమావతిపేట భక్తులకు ఇబ్బందులు లేకుండా గోడ నిర్మాణాన్ని తొలగింపజేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రేమావతిపేట్ గ్రామస్తుల విన్నపం మేరకు యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి బోనాల పండుగకు రాకపోకలు కొనసాగించేందకు అడ్డుగా నిర్మించిన గోడను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ చోరవతో తొలగింప చేశారు. బోనాల పండుగకు ఆడపడుచులు బోనం ఎత్తుకోని పోవుటకు అడ్డుగా నిర్మించిన గోడను తొలగించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి సహకారం అందించిన యూనివర్సిటీ వీసీ జానయ్య, రిజిస్ట్రార్ విద్యాసాగర్‌లకు సైతం ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం ప్రేమావతిపేట గ్రామ అధ్యక్షుడు గోల్కొండ రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కార్యవర్గ సభ్యులు లేవి రాజ్, చంద్రశేఖర్, ఆగపల్లి నర్సింహ్మా, సుమన్, సుభాష్, ఉపేందర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ్, అనిల్‌కుమార్, గౌతమ్, నవీన్, కె.కృష్ణ, రవి, దేవేందర్, అక్షయ్, సురేందర్, డి.సన్నీ, డి.కృష్ణ, బాబు, శ్రీను, రాజు, గడ్డ సత్తయ్య, జనార్ధన్, హరీష్, సునీల్, కుమార్, నరహరి, నాని తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.



**భద్రాద్రి కొత్తగూడెం జులై 16:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు. గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.

**గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు. గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

**మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు.

"భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు. ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు. ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**కప్పాటి పాండురంగా రెడ్డి**



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ది కోసం నిరంతరం కృషి చేస్తుందని, మహాలక్ష్మి పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 500కే గ్యాస్ సిలెండరు, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లు మహిళా సంఘాలకు పెట్రోల్ పంపుల కేటాయింపు లాంటి పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను బలోపేతం చేయడానికి కృషి, తక్కువ వడ్డీకే రుణాలు, ఆర్థిక సహాయం, దమహిళా సంఘాలకు చేయూతలో భాగంగా వారు తీసుకున్న రుణాలకు వడ్డీని ప్రభుత్వమే చెల్లించేందుకు వీలుగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఇందుకు ప్రభుత్వం ఇటీవల రూ.344 కోట్లను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కి విడుదల చేసింది. ఇందులో రూ.300 కోట్లు గ్రామీణ మహిళాసంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు చెల్లిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో శనివారం వరకు చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ వెంటనే ఆయా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమవుతాయి. మహిళా సంఘాల సభ్యులకు అమలు చేస్తున్న ప్రమాద, రుణబీమా పథకాల చెక్కులను సైతం పంపిణీ చేస్తుంది. మహిళా సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తూ చనిపోతే బీమా పథకం కింద ఆమె కుటుంబానికి రూ.10 లక్షలు, రుణాలు తీసుకున్న వారు చనిపోతే వారి పేరిట ఉన్న రుణాల మాఫీని అమలు చేస్తోంది. ఏడాదిన్నరగా రాష్ట్రంలో చనిపోయిన 385 మంది సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా, 2,502 మంది కుటుంబాలకు రుణ బీమా చెక్కులను పంపిణీ చేస్తుందని పాండురంగా రెడ్డి అన్నారు.

# 75 ఏండ్ల వృద్ధుని పై నాగులదేవులపల్లి గ్రామస్తుల దాడి

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 16: తన మామ నయీముద్దీన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మొహిన్ అన్వర్ అనే వ్యక్తి పోలీసులను మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం దౌల్తాబాద్ లో విలేకరులతో మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నాగులదేవులపల్లి గ్రామ శివారులో గల నయీముద్దీన్ అనే తన మామకు 75 సంవత్సరాలు వయసు ఉంటుందని అన్నారు. తన ఫామ్ హౌస్ లో ఈనెల 10వ తేదీన మిత్రులతో సేద తీరుతుండగా నాగుల్ దేవులపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు నయీమ్ ఫామ్ హౌస్ లోకి చొరబడి ప్రహరీ గోడ పై నుండి దూకి గెస్ట్ హౌస్ అద్దాలు, డోర్లు పగలగొట్టారని తెలిపారు. అంతటితో ఆగకుండా నయీమ్ పై దాడి చేసినట్లు అతని అల్లుడు మొహిన్ అన్వర్ తెలిపారు. అతని మామ పై జరిగిన దాడి గురించి తెలియపరిచారు. నాగుల్ దేవులపల్లి గ్రామంలో నయీమ్ కు ఒక ఫామ్ హౌస్ ఉంది. దాని చుట్టూ ప్రహరీ గోడ ఉంది. ఈ ఫామ్ హౌస్ చుట్టూ సీసీ కెమెరాల పహారలో ఉంటుంది. అయితే ఈనెల 10వ తేదీన తన ఫామ్ హౌస్ లో మిత్రులతో సేద తీరుతుండగా అకస్మాత్తుగా గ్రామానికి చెందిన కొంతమంది చొర బడి నహీం పై ఘోరంగా దాడి చేశారని మీడియా ముఖంగా తెలియజేశాడు. నయీంపై గణేట్ రాళ్లతో, ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారని ఆవేదన చెందారు. తన మామకు విపరీతమైన గాయాలు అయ్యాయని అన్నారు. ఆయన హైదరాబాద్ లో ఆసుపత్రిలో ఐసీయులు ఉన్నారని, దాడి జరిగిన విషయాన్ని వెంటనే 100 కాల్ కు ఫోన్ చేసి వివరాలు తెలుపగానే పోలీసులు సంఘటన స్థలానికి చేరి మా మామను కాపాడారని ఆయన తెలిపారు.



# మానవత్వం చాటుకొని ..వానరానికి అంత్యక్రియలు

**గంగోరిగూడెంలో వానరానికి అంత్యక్రియలు**

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల పరిధిలోని గంగోరిగూడెం గ్రామములో అనారోగ్యంతో కోతి మృతి చెందడం జరిగింది..గమనించిన గ్రామస్థులు మాజీ సర్పంచ్ పానుగంటి పారిజాత నర్సింహా గౌడ్ కు విషయం తెలపడంతో గ్రామస్థులతో చర్చించారు.. వానరాలను ఆంజనేయుడి ప్రతిరూపకంగా భావించి,భక్తి శ్రద్ధలతో గ్రామములో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించి గ్రామస్థులు తమ మానవత్వం చాటుకొన్నారు.

## బైరాగిగూడ నుంచి నార్సింగి రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ నుంచి నార్సింగి రహదారి ఆర్మీ పరిధిలో ఉన్నందున సమస్య పరిష్కరించాలని బైరాగిగూడ కాలనీ వాసులు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జీ, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం కాలనీ వాసులతో కలిసి రహదారి మార్గాన్ని సందర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో చర్చించి కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కేకేనగర్, విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీ మధ్యలో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటగ్ ఏర్పాటు ఆపాలని చెప్పి ఆల్ కాలనీ వాసులు శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు కొండె మహేష్‌యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు మహలింగంగౌడ్, పి.ఎస్.మల్లారెడ్డి, దామోదరరెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్, శేఖర్‌ముదిరాజ్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, పవన్‌సాయి, అర్జున్, శివలీల, భాగ్య, ప్రదీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలంతా బోనాల పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

**నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జి.ఉషారాణి**



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య బోనాల పండుగను జరుపుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జి.ఉషారాణి అన్నారు. నార్సింగిలో బోనాల పండుగల సందర్భంగా ఆమె ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆనందోత్సవాల మధ్య పండుగలను జరుపుకోవాలన్నారు. వర్షాలు బాగా కురవాలని, సిరిసంపదలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో ప్రజలంతా ఎల్లవేళలా సంతోషంతో ఉండాలనా ఆ అమ్మవారిని కోరారు. లక్ష్మమ్మ, పోచమ్మ తల్లుల దయంతో ప్రజంతా సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం సీజ్ చేసిన అధికారులు

గండిపేట్(క్రైం మిర్రర్): అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాన్ని చేపడుతున్న దానిని అధికారులు బుధవారం సీజ్ చేశారు. రాజేంద్రనగర్ మండలం ఉప్పర్‌పల్లి జనచైతన్య కాలనీలోని అఫ్జల్ నవాజ్‌ఖాన్ విలా నెంబర్ 36లో మూడు అంతస్తులకు అనుమతి తీసుకొని 4వ ఫ్లోర్‌తో పాటు పెంట్‌హౌస్ నిర్మిస్తున్నాడు. భవన యజమానికి షోకాజ్ నోటీసులు ఇవ్వడంతో పాటు స్పీకింగ్ ఆర్డర్ జారీ చేశామన్నారు. కానీ యజమాని ఆదేశాలను పాటించలేదన్నారు. భవనాన్ని పూర్తి చేయడంతో ముందుకు సాగాడన్నారు. అందువల్ల అనధికారిక 3వ అంతస్తు, 4వ అంతస్తులలోని పెంట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## వావిళ్ళపల్లి లో ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 16( క్రైమ్ మిర్రర్): మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సుశీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ %డ% డెవలపర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినాన్ని సంస్థాన్ నారాయణపురం మండల వావిళ్ళపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్కర్తి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కర్తి సత్తయ్య, శ్రీరాముల మైసయ్య, మాజీ వార్డు మెంబర్ ఆత్మూరు పెంటయ్య, నెల్లికంటి శంకర్, మొత్తం గుండెపంగా స్వామి, ఆందోజు బ్రహ్మాచారి, ఐతరాజు పెద్ద మల్లయ్య,వల్లపోజు విష్ణు, గణేష్, దోటి రాజు, యువ నాయకులు వావిళ్ళ నాగరాజు, పర్వనబోయిన మల్లికార్జున, జక్కర్తి పరమేష్, దుబ్బాక ప్రవీణ్, వంగూరి రామకృష్ణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

